ఆంధ్రప్రదేశ్ – ప్రభుత్వము

అటవీశాఖ

సూచిక నెం: 646/2002/ఎఫ్.ఎస్.డి

తేది: 15.02.2019

డివిజనల్ అటవీశాఖాధికారి కార్యాలయము,
సంచారదళ నిఘా విభాగము, పీలేరు,
చిత్తూరు జిల్లా.

## స్వాధీనపు ఉత్తర్వు

ఈ దిగువ తెలియచేసిన వివరములు గల వాహనములను ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం, చిత్తూరు జిల్లాలో ఎటు వంటి రవాణా పర్మీట్టు/ ప్రభుత్వ గుర్తులు లేకుండా ఎర్రచందనము దుంగలను అక్రమ రవాణా చేయుచుండగా చిత్తూరు జిల్లాలోని సంచారదళ నిఘా విభాగము, పీలేరు వారు స్వాధీన పరచుకొని ఆంధ్రప్రదేశ్ అటవీ చట్టం, 1967 సెక్షన్ 44(2) ను అనుసరించి అధీకృత అధికారి అయిన డివిజనల్ అటవీశాఖాధికారి, సంచారదళ నిఘా విభాగము, పీలేరు వారి యెదుట హాజరు పరచడమైనది.

సదరు వాహనములను ఆంధ్రప్రదేశ్ అటవీ చట్టం, 1967 సెక్షన్ 44(2-ఎ) ప్రకరము ఎందుకు ప్రభుత్వపరము చేయకూడదో తెలియజేయవలసిందిగా సంబంధించిన వారందరినీ కోరుతూ విశలాంధ్ర పత్రిక తేది: 21.12.2017 మరియు ఆంధ్ర భూమి పత్రిక తేది: 27.12.2018 నందు ప్రకటనను ప్రచురించడమైనది. కాని ఈ రోజు వరకు సదరు ప్రకటనపై ఎటువంటి అభ్యర్ధనలు/ విజ్ఞాపనలు / స్పందన రానందున, నదరు వాహనములను 05.01.2019 మరియు 11.01.2019 తేదిన ప్రభుత్వపరము చేయడమైనది.

ఇందు మూలముగా సంబంధితులందరికీ తెలియజేయునది ఏమనగా, ఈ ఉత్తర్వులపై మీకు అభ్యంతరాలు ఏమైన ఉన్నచో, ఈ ఉత్తర్వు ప్రచురించబడిన తేది నుండి 15 దినములలోపు అటవీ సంరక్షణాధికారి, వన్యప్రాణి సర్కిల్, తిరుపతి లేదా జిల్లా కోర్టు, చిత్తూరు నందు మీ అప్పీలును దాఖలు చేసుకొనవచ్చును.

నిర్దిష్ట కాలపరిమితిలోపల ఎటువంటి అప్పీలు అందనిచో, క్రింద సంతకము చేసిన అధికారి చట్ట ప్రకారం తగు నిర్ణయం తీసుకొని సదరు వాహనములను పూర్తిగా ప్రభుత్వపరము చేయదురని తెలియజేయుడమైనది.

### వాహనముల వివరములు

| వ. సం | నేరములసంఖ్య మరియు తేది | వాహనముల వివరములు | నేరము జరిగిన ప్రదేశము | ఎర్రచందనము పరిమాణము | వివిధ పత్రికల ద్వార సోకాజు నోటీసుప్రకటించిన తేది | ప్రభుత్వ పరము చేయబడిన తేది |
|---|---|---|---|---|---|---|
| 1 | OR No. 85/2017-18 Dt: 16.10.2017 | Toyota Innova No. AP-04-AA-4599 | Vagalla Village Near Anjaneyaswamy Temple, Chittoor Dist., | 76 Kgs | విశాలాంధ్ర తేది: 21.12.2017 | 05.01.2019 |
| 2 | UDOR No. 6/2017-18, Dt: 14.11.2017 | Bajaj Pulsar 150 No. AP-03-TC-1997 | Damalacheruvu road near Gundalamma point, Chittoor District | 23 Kgs | విశాలాంధ్ర తేది: 21.12.2017 | 05.01.2019 |
| 3 | UDOR No. 7/2017-18, Dt: 20.11.2017 | Hyundai Accent car No. Nil | Gopalapuram near Kanikalama Gudi, Chittoor District | 34 Kgs | విశాలాంధ్ర తేది: 21.12.2017 | 05.01.2019 |
| 4 | UDOR No. 8/2017-18, Dt: 05.12.2017 | Tata Sumo No. KA-03-MH-2983 | Bheemavaram – Kothapeta near Gundalamma point, Chittoor District | 102 Kgs | విశాలాంధ్ర తేది: 21.12.2017 | 05.01.2019 |

| | | | | | | |
|---|---|---|---|---|---|---|
| 5 | UDOR No. 9/2017-18,<br>Dt: 27.12.2017 | Ford Escort No. KA-09-N-6999 | Kalluru – Damalacheruvu road near Damalacheruvu ghat, Chittoor District | 43 Kgs | ఆంధ్ర భూమి తేది:<br>27.12.2018 | 11.01.2019 |
| 6 | UDOR No. 10/2017-18,<br>Dt: 16.01.2018 | Chevrolet Tavera No. KA-16-M-2496 | Bhakarapeta Village, Chittoor District | 46 Kgs | ఆంధ్ర భూమి తేది:<br>27.12.2018 | 11.01.2019 |
| 7 | OR No. 80/2018-19,<br>Dt: 02.07.2018 | Toyota Qualis No. AP-01-Y-1854 | Yellamanda Cross, Piler Mandal, Chittoor District | 72 Kgs | ఆంధ్ర భూమి తేది:<br>27.12.2018 | 11.01.2019 |
| 8 | UDOR No. 2/2018-19,<br>Dt: 30.08.2018 | Tata Indica No. AP-04-AA-1673 | Piler – Pincha road near Bonthakanuma, Chittoor District | 72 Kgs | ఆంధ్ర భూమి తేది:<br>27.12.2018 | 11.01.2019 |

డివిజనల్ అటవీశాఖాధికారి,
సంచారదళ నిఘా విభాగము, పీలేరు,
చిత్తూరు జిల్లా, ఆంధ్ర ప్రదేశ్.

ఇందు నకలు అటవీ సంరక్షణాధికారి, వన్య ప్రాణి సర్కిల్, తిరుపతి వారికి సమాచార నిమిత్తమై సమర్పించడమైనది.

---

ఇందు నకలు అటవీ క్షేత్రాధికారి, సంచారదళ నిఘా విభాగము, పీలేరు వారి నోటీసు బోర్డు నందు కనబరచవలసినదిగా అదేశించడమైనది